బీఆర్ఎస్ నాయకుల నిరసన

ధర్మపురి, జనవరి 6: రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చినందుకు సోమవారం ధర్మపురిలో అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రైతుల కిచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. రైతు భరోసాకు కోత పెట్టిందన్నారు. రైతు భరోసా పథకం కింద ప్రతీ ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, ఇప్పుడు ఎకరాకుల రూ.15 వేలు కాదు రూ. 12 వేలు మాత్రమే ఇస్తామని ప్రకటించడం ద్వారా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందన్నారు. ఇప్పటికే వానాకాలం పంటలకు రైతు భరోసా ఎగ్గొట్టిందన్నారు. మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్, రాజేశ్, నాయకులు రాజేశ్, శేఖర్, తిర్మందాసు అశోక్, వేణు, శంకర్‌రాజు, నర్సయ్య, ఆసిఫ్, మహేశ్, విజయ్ తదితరులున్నారు.

పెంచిన కూలి చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న హమాలీలు

జగిత్యాల, జనవరి 6 : పెంచిన సివిల్ సప్లై హమాలీ కూలీ రెట్ల జీవో విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, మల్యాల, ధర్మపురి గోదాం పాయింట్లు ఆరు రోజులుగా హమాలీ కూలీ రేట్లు పెంచిన జీవోను విడుదల చేయాలని, ఇతర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని నిరవధిక సమ్మె చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. హమాలీ కార్మిక సంఘం నాయకులు బీ మల్లయ్య, ఈ ఇస్తారి, జీ తిరుపతి, వై నరసయ్య, డీ మల్లేశం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ముక్రం, సహాయ కార్యదర్శి వెన్న మహేశ్, కిరణ్ పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ సత్య ప్రసాద్
- ప్రజావాణి ఫిర్యాదులు 42

దరఖాస్తులను తీసుకుంటున్న కలెక్టర్

జగిత్యాల రూరల్, జనవరి 6 : ప్రజావాణిలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బీ ఎస్ లత, గౌతమ్ రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభావంతుల వెలికితీసేందుకు క్రీడలు దోహదం చేస్తాయి

గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ టోర్న మెంట్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాలో వివిధ పాఠ శాలలకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన టోర్న మెంట్‌లో వివిధ క్రీడల్లో ప్రతిభ చూపి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులను కలెక్టర్ ప్రజావాణి ఆడిటో రియంలో అభినందించారు. విద్యార్థులను కలెక్టర్‌తో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సనత్ కుమార్, తదితరులు అభినందించారు.

ఉపాధి అయినా చూపండి.. లేదంటే ఆత్మహత్యకు అనుమతించండి..

ఉపాధి అయినా చూపండి.. లేదంటే ఆత్మహత్యకు అనుమతించాలని అల్లీపూర్‌కు చెందిన నక్క సునీత కలెక్టర్ సత్య ప్రసాద్‌తో మొరపెట్టుకుంది. సునీతకు ముగ్గురు సంతానం, కాగా, ముగ్గురు దివ్యాంగులుగా పుట్టారు. వారి పోషణ భారం సునీత మీద పడడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భర్త ఉపాధి కోసం వెళ్లాడు. సునీత పీజీ, స్పెషల్ బీఈడీ చదివింది. అర్హతలు ఉన్నా, చిన్న ఉపాధి చూపించాలంటే ఎవరూ ముందుకు రావడం లేదు.. కనీసం కాంట్రాక్టు ఉద్యోగం అయినా చూపించాలని వేడుకుంది. ఉద్యోగం ఇవ్వని పక్షంలో ముగ్గురు పిల్లలతో ఆత్మహత్యే శరణ్యమని మొరపెట్టుకుంది.

- నక్క సునీత, అల్లీపూర్, రాయికల్ మండలం

సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు : ఎస్పీ

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 6 : సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాపేట అధ్యక్ష, కార్యదర్శుల ఏకగ్రీవం

జగిత్యాల రూరల్, జనవరి 6 : జిల్లా కేంద్రంలోని వివేకానంద మినిస్టేడియంలో సోమవారం జరిగిన జిల్లాపేట ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శులుగా విశ్వప్రసాద్, అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నవీన్, మహిళా ఉపాధ్యక్షురాలిగా మల్లీశ్వరి, కోశాధికారిగా బాస్కర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పేట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, పెద్దపెల్లి అధ్యక్షులు చంద్రయ్య, సిరిసిల్ల అధ్యక్ష, కార్యదర్శులు అనీల్, డేవిడ్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పాషా, జిల్లా పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

కొడిమ్యాల, జనవరి 6 : విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ సందీప్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయేంద్ర, పీడీ రాజమల్లయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి, జనవరి 6 : సెంట్రింగ్ కార్మికుల సంక్షేమ సంఘం మెట్‌పల్లి పట్టణ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఆకుల లింగారెడ్డిని, అదే విధంగా అధ్యక్షుడిగా పొట్ట ప్రసాద్‌బాబు, ఉపాధ్యక్షుడిగా దోనకొండ లక్ష్మణ్, కోశాధికారిగా సయ్యద్ అబ్బాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోమిడి ప్రదీప్, కార్యవర్గ సభ్యులుగా వేముల గోపి, బాలరాజు, బేదుగం సాయన్న, ఎర్రవెల్లి రవి, కోల ప్రశాంత్, రాజమోహన్, సురేశ్, రాజేందర్, సయ్యద్ అలీని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. న్యాయ సలహాదారు పుప్పాల లింబాద్రి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ధర్మపురి రూరల్, జనవరి 6: మండలంలోని తిమ్మాపూర్ శివారులో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో తిమ్మాపూర్‌కు చెందిన కే పోచయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ శివారులోని పంచముఖి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్న పోచయ్య సోమవారం తన పని ముగించుకొని తన గ్రామమైన తిమ్మాపూర్‌కు బైక్‌పై వెళ్తుండగా, రాయపట్నం నుంచి ధర్మపురి వైపు వస్తున్న ధర్మారం మండల కేంద్రానికి చెందిన కటుకూరి రమేశ్ వేగంగా వస్తూ పోచయ్య బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పోచయ్యను చికిత్స కోసం జగిత్యాల దవాఖానకు తరలించారు. పంచముఖి ఆంజనేయస్వామివారి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో కిరాణం దుకాణం దగ్ధం

ధర్మపురి రూరల్, జనవరి 6 : మండలంలోని జైన గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన వాసం సత్తయ్య కిరాణ దుకాణంలో ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో షాపు దగ్ధమైంది. ప్రమాదంలో సామగ్రితో పాటు రెండు ఫ్రిడ్జులు కాలిపోయాయి. రూ. 2 లక్షల వరకు ఆస్థినష్టం వచ్చినట్లు బాధితుడు తెలిపాడు.

'ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించాలి'

మెట్‌పల్లి, జనవరి 6 : పట్టణంలోని పాత బస్టాండ్, డిపో సర్కిల్ ప్రాంతంలో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించాలని కోరుతూ యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఐ కిరణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. యువజన సంఘాల నాయకులు రమేశ్, ఆర్మూర్ రంజిత్, నరేందర్, రాజు, సునీల్ పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి, జనవరి 6: ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవీందర్ సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై పలువురు దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ మాట్లాడుతూ, సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజవాణిని వినియోగించుకోవాలని, వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఏంఈవో సులోచన, ఏవో శ్రీకాంత్, ఏపీఎం సమత, తదితరులు ఉన్నారు.


దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్ రవీందర్

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా రాపాక గట్టవ్వ W/o. సత్తయ్య R/o. కోటి లింగాల, వెల్గటూర్ మం॥ జగిత్యాల జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము జగిత్యాల జిల్లా వెల్గటూర్ మం॥ కోటి లింగాలలో 244.44 చ.గ.లలోని RCC గృహము నెం. 2-20 గల దానిని INDUSIND BANK LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించినారు. లోగడ రాపాక గట్టవ్వ గారు ఇట్టి ప్రాపర్టీని రాపాక సత్తయ్య S/o. మల్లయ్య R/o. కోటి లింగాల గారి నుండి రిజిష్టర్డ్ గిఫ్ట్‌డీడ్ నెం. 5907/2024 ద్వారా పొందినారు. ఇట్టి ప్రాపర్టీకి హద్దులు: తూర్పు: రోడ్, పడమర: ఎటవేని మల్లమ్మ గారి ఇల్లు, ఉత్తరం: రాపాక సత్తయ్య గారి ఇల్లు, దక్షిణం: రంగు శ్రీనివాస్ గారి ఇల్లు . కావున పై లోను వ్యవహరమునకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు, లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ఇండసిండ్ బ్యాంక్ లి॥ కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995 ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మర్రిపెల్లి ఊర్మిల W/o. కర్ణాకర్ R/o.పెగడపల్లి , జగిత్యాల జిల్లా గారు మార్టిగేజ్ లోను నిమిత్తము జగిత్యాల జిల్లాలోని పెగడపల్లిలో 211.04 చ.గ.లలో గల RCC గృహం నెం. 5-81, గల దానిని INDUSIND BANK LTD కరీంనగర్ బ్రాంచ్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ మర్రిపెల్లి ఊర్మిల గారు ఇట్టి ప్రాపర్టీని మర్రిపెల్లి కర్ణాకర్ S/o. రాజయ్య, R/o. పెగడపల్లి , జగిత్యాల జిల్లా గారి నుండి రిజిష్టర్డ్ గిఫ్ట్‌డీడ్ నెం. 1654/2022 ద్వారా పొందినారు. ఇట్టి ప్రాపర్టీకి హద్దులు తూర్పు: గ్రామ పంచాయితీ రోడ్, పడమర: గంధ్ర రాజిరెడ్డి గారి ఇల్లు & కాలిస్థలము ఉత్తరం: మర్రిపెల్లి పోచయ్య గారి ఇల్లు, దక్షిణం: మర్రిపెల్లి కర్ణాకర్ గారి ఇల్లు. కావున పై లోను వ్యవహరమునకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ఇండసిండ్ బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995 ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

హామీలను నెరవేర్చాలి

భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు

మల్లాపూర్, జనవరి 6 : రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి చేపూరి విజయభాస్కర్ కోరారు. సోమవారం రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వీర్‌సింగ్‌కు నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని, లేకుంటే భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు రావుల లింగారెడ్డి, మండలాధ్యక్షుడు కల్లెం మహిపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కాసారపు భూమారెడ్డి, జిల్లా కార్యదర్శి ఇప్ప రాజేందర్, నాయకులు లక్ష్మణ్, మొరపు గంగరాజు, క్యాతం రాజేందర్, పోశంపల్లి రమేశ్, మల్లారెడ్డి, భాస్కర్, గంగారెడ్డి, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

సాగు చేసే భూములకే భరోసా : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, జనవరి 6: ఎలాంటి ఆంక్షలు లేకుండా సాగు చేసే భూములన్నింటికీ పసలుకు రూ.6వేల చొప్పున రెండు పంటలకు రూ.12వేలు ఎకరానికి అందిస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతు కూలీలు మరింత దయనీయ స్థితిలో ఉన్నారని, వారికి చేయూత అందించేందుకు నెలకు రూ. వెయ్యి చొప్పున ఏడాదికి రూ.12వేలు అందిస్తామని చెప్పారు. సమావేశంలో నాయకులు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బండ శంకర్, పుప్పాల అశోక్, దుర్గయ్య, బీరం రాజేశ్, జగదీశ్వర్, చందా రాధకిషన్, కమటాల శ్రీనివాస్, స్వామి రెడ్డి, పరీక్షిత్ రెడ్డి, లైశెట్టి విజయ్, బొల్లి శేఖర్, ధర రమేశ్ బాబు, గంగం మహేశ్, రజినీకాంత్, గంగాధర్ పాల్గొన్నారు.

కోరుట్ల మున్సిపల్ సాధారణ సమావేశం

కోరుట్ల, జనవరి 6 : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వివిధ అభివృద్ధి పనుల కోసం 23 అంశాలను ప్రవేశపెట్టగా, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదం తెలిపారు. అంతకుముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, కమిషనర్ బట్టు తిరుపతి, డీఈఈ సురేశ్, మేనేజర్ శ్రీనివాస్, టీపీవో ప్రవీణ్‌కుమార్, జేఏవో శివకుమార్, ఏఈ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

మల్లాపూర్, జనవరి 6 : మండల కేంద్రానికి చెందిన రామ నర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2000-01 విద్య సంవత్సరంలో పదో తరగతి చదివిన తోటి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. బాధిత కుటుంబ సభ్యులకు పూర్వ విద్యార్థులు జమ చేసిన రూ. 58, 000 నగదును సోమవారం అందజేశారు. అలాగే పిల్లల చదువుకు తమవంతుగా సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కోసం విప్‌కు వినతి

ధర్మపురి, జనవరి 6 : మండలంలోని నేరెళ్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం నేరెళ్ల, గోవిందుపల్లి గ్రామాల రైతులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. 1968 నుంచి 2004 వరకు నేరెళ్లలో సహకార సంఘం ఉండేడిదని, సిబ్బంది కొరతతో నాడు ధర్మపురి సహకార సంఘంలో విలీనం చేశారని గుర్తుచేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నూతన సహకార సంఘాల ఏర్పాటులో భాగంగా నేరెళ్లలో నూతన సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని విప్‌ను కోరారు. ఇక్కడ ధర్మపురి సహకార సంఘం వైస్ చైర్మన్ షేర్ల రాజేశం, న్యాయవాది రమేశ్, డైరెక్టర్ జాజాల లక్ష్మి, మాజీ ఎంపీటీసీ రెడ్డవేని సత్యం తదితరులున్నారు..

అంగన్‌వాడీ యూనియన్ 34వ వ్యవస్థాపక దినోత్సవం

జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

జగిత్యాల, జనవరి 6 : ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ 34వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాల యంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ రజిత జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సీఐటీయూ జిల్లా కో-కన్వీనర్ కోమటి చంద్రశేఖర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకులు జయప్రద, మణేమ్మ, ధర్నావతి, మరియా, రజిత, రిజ్వాన, జ్యోతి, స్వప్న, మమత, రాధ, బాబాయి పాల్గొన్నారు.

'రైతు బీమా' సద్వినియోగం చేసుకోవాలి

కథలాపూర్, జనవరి 6 : రైతు బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో యోగిత సూచించారు. సోమవారం ఏవో యోగిత విలేకరులతో మాట్లాడుతూ, రైతు బీమా పథకం ఉన్న రైతులు మరణిస్తే రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతు మరణించిన వెంటనే సంబంధిత ఏఈవోలను సంప్రదించి, రైతు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, నామినీ ఆధార్ కార్డు, నామినీ బ్యాంక్ అకౌంట్ జిరాక్సు ఇవ్వాలని తెలిపారు. ఏఈవోలు శేఖర్, హరీశ్, సంధ్యారాణి, మౌనిక, సుష్మశ్రీ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కథలాపూర్, జనవరి 6 : మండల కేంద్రం ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం కోటి 13 లక్షల విలువ గల 113 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, 23 లక్షల 47 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ నెల 26 నుంచి ఎకరానికి రూ.12 వేలు రైతు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ వినోద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీషా, డైరెక్టర్ కారపు గంగాధర్, ఎండీ హఫీజ్, గడ్డం చిన్నారెడ్డి, మల్లేశం, జవ్వాజీ చౌదరి, శేఖర్ పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

జగిత్యాల జనవరి 6 : కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరణకు పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ గౌరవ భృతిగా ప్రతి నెలా పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్‌పై కేంద్రం ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు. టీ పెన్షనర్స్ జిల్లా శాఖ కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పీసీ హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, సంయుక్త కార్యదర్శి విఠల్, నాయకుడు ఎండీ ఇక్బాల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మల్యాల అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి విద్యార్థులు ఎంపిక కావాలి

జగిత్యాల టౌన్, జనవరి 6 : జిల్లా స్థాయి నుంచి విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదగాలని అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి పేర్కొన్నారు. గత నెలలో ఓల్డ్ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్, ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలో ఎంపికైన 22 మంది విద్యార్థులు, గైడ్ టీచర్లు ఈ నెల 7 నుంచి 9 తేదీల వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరుగు రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదర్శనలో పాల్గొనేందుకు వెళ్తున్న విద్యార్థుల బస్సును గౌతంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికై జిల్లాకు గుర్తింపు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యాధికారి కే రాము, సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశ్, డీసీఈబీ కార్యదర్శి మురళీమనోహ రాచారి, బోయినిపెల్లి ఆనందరావు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ధర్మపురి, జనవరి 6 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని సీఐ రాంనర్సింహారెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం ధర్మపురి మండలం మగ్గిడిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ, సమయం వృథా చేయకుండా కష్టపడి చదివి ప్రయోజకులై తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో త్వరలో డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అధ్యాపకులతో మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మల్యాల, జనవరి 6 : సీఎం రేవంత్‌రెడ్డి ఎకరానికి రైతు భరోసాను రూ. 15 వేలు అందజేస్తామని చెప్పి, నిధుల లేమి అనేకారణం చెప్పి రూ. 12 వేలకు కుదించడాన్ని నిరసిస్తూ మండల తహసీల్దార్ మునీందర్‌కు మండల బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. గడిచిన పంటకాలానికి రైతుభరోసాను అందజేయలేదని, ప్రస్తుతం రెండు పంటల రైతు భరోసాను రైతుల ఖాతాల్లోకి విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు సాగర్‌రావు, బోయినిపల్లి మ